# పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు నొందుడి

## Repent For the Kingdom of Heaven in Near

## ఉపోద్ఘాతము

దేవుని రాజ్యమనునది కేవలం మాటమాత్రమయినది కాదు; ఇది శక్తివంతమైన మరొక అంశము కాదు; ఇది క్రైస్తవులలో దేవుని శక్తియైయున్నది. ఆయన రాజ్యము యొక్క వాస్తవికతలోని మన విశ్వాసము, దేవుని రాజ్యపు సారాంశముతో మనలను బలపరుస్తుంది. దేవుని ఆత్మీయ రాజ్యపు సారాంశము మన "లోక దృక్పథమును ప్రభావితం చేస్తుంది (1 కొరింథీ. 2:4, 5; 4:20). యేసు, రాజ్యమును గూర్చి ప్రకటిం చుట ద్వారా దానిని మానవుల యొద్దకు తెచ్చియున్నాడు (లూకా 4:43). తనను తాను సిలువపై బలి అర్పించుకొనుట ద్వారా, కాలములో క్రొత్త ఆత్మీయ రాజ్యమును సిద్ధపరచునట్లు యేసు, దేవుని బలపరచినాడు (2 కొరింథీ. 5:16-19). ఈ పరిధిలోనే పరలోకములో దేవుని చిత్తము నెరవేరుచున్నట్లు భూమిమీద నెరవేరుచున్నది (మత్తయి 6:10). సాతాను రాజ్యములో నుండి యేసు పిలిచిన ప్రజలతో తన చిత్తము నెరవేరుచోట మాత్రమే దేవుని రాజ్యము కనుగొనబడుతుంది (లూకా 17:20, 21). క్రైస్తవులకు ఆత్మసంబంధమైన ఆశ్వీర్వాదములన్ని అందుబాటులో ఉంటాయి. అప్పుడు పరిశుద్ధాత్ముడు దేవుని నిత్య కుటుంబము కొరకు పిల్లలను అభివృద్ధిపరచు పనిని చేయ గలడు (ఎఫెసీ. 1:3-14). "క్రీస్తునందు"గా గుర్తింపు పొందిన పరిపక్వత చెందిన ప్రజలలో దేవుని చిత్తము నెరవేర్చుటకు, తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఈ పరిధిలో పనిచేస్తున్నారు (1 కొరింథీ. 15:22). ఈ రాజ్యములో యేసు భూమిమీద దేవుని కుటుంబమును అభివృద్ధి పరుస్తున్నాడు (ఎఫెసీ. 2:19-22). యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తరువాత, "క్రీస్తునందు" రాజ్య ప్రత్యక్షత, "వాగ్దాన సంతానము" కొరకు ప్రత్యేకమైనదై ఉన్నది (యోహాను 18:36; రోమా 9:8). దేవుని రాజ్యము యొక్క "మానవ ప్రమేయము" కొరకు యేసుక్రీస్తు చేసినది ఇదే. ఆయన, తన తండ్రియైన దేవుని కొరకు మరియు దేవుడు సృజించిన జీవాత్మలు అనగా విశ్వాసుల కొరకు దీనిని చేసినాడు (యోహాను 12:23, 24; 14:12-14; 1 కొరింథీ. 2:6-10; ప్రకటన 19:6-8). అపొ. కార్య. 2:42-47లో "క్రీస్తునందు" రాజ్యములోని జీవితమును మొదటి విశ్వాసులు అనుభవించు దృశ్యమును మనము చూస్తాము. పైన చెప్పినవి, గత పాఠములో చెప్పబడిన ముఖ్య అంశము యొక్క సారాంశమైయున్నవి. ఈ అంశములపై కొనసాగించుట ఈ పాఠము యొక్క గురియై యున్నది.

## పాఠము

"యేసు-పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి" మత్తయి 4:17 అని చెప్పినప్పుడు ఆయన ఉద్దేశమును గూర్చి మనము మరల ఆలోచిం చుదుము. థెయొఫిలా మరియు మొదటి శతాబ్దపు ఇతర క్రైస్తవులకు ఏమి బోధింప బడినదో దానియందలి విశ్వాసమునకు, మన విధేయత ద్వారా, పరలోక రాజ్యము క్రైస్తవుల యొద్దకు వస్తుంది. యేసు బోధించినదానంతటిలో రాజ్యమున్నది గనుక వారికి దేవుని రాజ్యము బోధింపబడినది (లూకా 4:43; అపొ. కార్య. 1:3-8; 28:31). ఆయన బోధించిన ప్రతి పాఠము, దేవుని రాజ్యములోనికి తగినట్లుగా దేవుని కుమారుల వైఖరికి సంబంధించిదైయున్నది. యేసు అపొస్తలులు బోధించిన అదే దేవుని రాజ్య సందేశము ఒక వ్యక్తి వినకపోయినట్లయితే, నీటిద్వారా, ఆత్మద్వారా జన్మించటం సాధ్యము కాదు (యోహాను 3:5; అపొ. కార్య. 8:12; 20:25). తిరిగి జన్మించుటలోని చివరి క్రమములో, క్రైస్తవులు యేసుక్రీస్తు మార్గములోనికి మార్చబడియున్నారు (రోమా 6:8-11; కొలొస్స. 1:13; ఎఫెసీ. 5:5). మనమిప్పుడు రాజ్యపౌరులము (ఫిలిప్పీ. 2:14-16; 3:20, 21). క్రైస్తవులమైన మనము, మన ఆత్మీయ ఎదుగుదలనందు క్రొత్త నిబంధనను అంగీకరించుట కొనసాగించ వలెను; తత్ఫలితముగా, మనము మన రక్షణలో ఎదుగు చుండగా దేవుని మరియు క్రీస్తు రాజ్యము మనలోనికొస్తుంది (లూకా 17:20, 21; ఎఫెసీ. 5:5; ఫిలిప్పీ. 2:13; 1 పేతురు 2:2).

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు, ఎల్లప్పుడు దేవుని చిత్తమును నెరవేర్చినాడు మరియు ఇంకా నెరవేరుస్తున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు క్రైస్తవులను పాలించుట ఎక్కడ మనము చూస్తామో, అక్కడ మనము దేవుని రాజ్యమును చూస్తాము. దేవుని పరిపాలనా పరిధికి ఆవల, యేసు రాజ్యమును గూర్చి మనమాలోచించలేము. ఆయన ప్రియకుమారుని రాజ్యమునకు బయట, మనము సంఘమును గూర్చి ఆలోచించ లేము (కొలొస్స. 1:13, 14). నేడు నాలుగు సువార్తలలో యేసు మనకు బోధించిన దానిని సరిగా చదివి పూర్తిగా అర్థము చేసికొనుట కొరకు మనము పరలోక రాజ్యములో దేవుని కుమారుల గుర్తింపు కలిగియుండ వలెను. చివరిగా, దేవుని రాజ్యమును దేవునికి అప్పగించుటకు యేసు మధ్యాకాశములో ప్రత్యక్షమైన తరువాత, మరియు మన తీర్పుదినము తరువాత, ఇదే రాజ్యమును, దానిలోని జీవమును స్వతంత్రించుకొన వలెనని క్రైస్తవులు నిరీక్షిస్తారు (మత్తయి 19:29; 25:34; యాకోబు 1:12; 2:5; రోమా 2:7, 10; ప్రకటన 2:7, 11, 17, 26-29; 3:5, 12, 21). "మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" రోమా 8:16 కాబట్టి, భూమిమీద క్రైస్తవుల జీవితములో "దేవుని కుమారులను" గుర్తింపు చాలా ప్రాముఖ్యమైనది.

*మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంకా ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడైయున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును.*

*1 యోహాను 3:1-3*

"పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి" మత్తయి 4:17 అని యేసు చెప్పినప్పుడు ఆయన ఉద్దేశమేమో మరల మనము అర్థము చేసికొనవలసిన అవసరమున్నది. ఆయన చెప్పని దేమంటె, దేవుని రాజ్యము మొదటిసారి ఉనికిలోనికి వస్తుందని చెప్పలేదు. ఆయన రాజ్యములోనుండి మనము దేవుని వేరుపరచలేము; కాబట్టి, దేవుడు నిత్యుడు మరియు ఆత్మస్వరూపియై యుండుటవలన, ఆయన రాజ్యము నిత్య ఆత్మీయ రాజ్యమైయున్నది. ఆయన, పరలోక రాజ్యపు ఫలములు ఫలించలేని ప్రజల మధ్యకు దేవుని రాజ్యమును ప్రకటించుటకు యేసును పంపించినాడు (లూకా 4:43). దేవుడు కొందరు ఇశ్రాయేలీ యుల జీవితములో ఆయన రాజ్యమును నిర్వహించుటకు, ఇశ్రాయేలీయులతో చాలా పోరాడినాడు. "శేషము" (శేషించినవారు)లో ఆయన చిత్తము తెలియజేయబడి నప్పటికి, ఇశ్రాయేలీయుల దేశములో అది జరుగలేదు (రోమా 9:27; 11:5). పరలోకరాజ్యపు ఆత్మీయ స్వభావమును తెలియజేయుటకు యేసు వచ్చినందున, రాజ్యము యూదులకు సమీపముగా ఉన్నది. యేసు ఆత్మీయ రాజ్యమును గూర్చి బోధించినప్పటికి, వారి భౌతిక రాజ్య దృక్పథమును బట్టి, యూదులు దానిని చూడలేక పోయినారు. దావీదు, సొలొమోను పరిపాలనకాలములో ఇతర దేశములకు సంబం ధించి ఇశ్రాయేలీయులు ఆనందించిన మహిమను ఆయన పునురుద్ధరించలేదు. యెరూషలేములోని ఆలయము నాశనమవవలసి వచ్చినది (మార్కు 13:1-4). భౌతిక దేవాలయమును తీసివేయుటకు, దేవుడు రోమా సైన్యమును అనుమతించినాడు. భూమిపై సమాధానమునకు అది గొప్ప సమస్యగా ఉన్నది (లూకా 21:20-24). ఆలయ ప్రాంగణములో భాగమని వారు నమ్ముతున్న గోడను గూర్చి భౌతిక ఇశ్రాయేలు ఇంకా దుఃఖిస్తూనే ఉన్నారు మరియు ఈ పాక్షిక ఆస్థిపై పట్టుసాధించిన మధ్య ప్రాచీనము సంక్షోభములో ఉన్నది.

మనము తిరిగి జన్మించిన ప్రాథమిక క్రమములోనే క్రైస్తవుని విశ్వాసము అభివృద్ధి చెందుట ప్రారంభమవుతుంది. దేవుని కుమారులుగా మన గుర్తింపులోని మన విశ్వా సము, నాలుగు సువార్తలలో యేసు తెలియజేసిన దేవుని నీతిని ఉత్పత్తి చేయుటకు ఎదుగుతుంది (రోమా 1:16, 17). మన గుర్తింపునుబట్టి ప్రజలు ప్రవర్తిస్తారు. అబద్ధీకులు అబద్దమాడుతారు, దొంగలు దోచుకొంటారు; దేవుని పిల్లలు ఏదీ చెయరు. యేసు బోధించిన వాటిలో మన ప్రవర్తన, మన విశ్వాసమును చూపించుట ప్రారంభించి నప్పుడు, క్రైస్తవులు నేర్చుకొను మూడవదశ జరుగుతుంది (మత్తయి 7:24). ఉదాహ రణకు, మత్తయి 5:3-7:23లో యేసు బోధలను గూర్చి మనమేమి అర్థముచేసికొని అనుభూతిచెందినామో, ఆ విధముగా క్రైస్తవులు తమ ప్రవర్తనాదశలో యేసు చెప్పినట్లుగా అవుతారు. వాస్తవమునకు, కరుణగలవారైయుండమని మనము బోధించనంతవరకు మనమెప్పటికి కరుణాచిత్తులమై యుండము. క్రొత్త నిబంధనలో మన విశ్వాసమునకు మనము విధేయులమగుచుండగా, ఆయన బోధలు, మన మనస్సులలో, ప్రారంభ మయినవి (రోమా 1:5; 2 కొరింథీ. 3:18; హెబ్రీ. 8:10). మనమెవరమో-అనగా మనలను దేవుని వాక్యము దేవుని కుమారులము, కుమార్తెలముగా నిర్వచిస్తుంది (2 కొరింథీ. 6:16-18). దేవుని వాక్యమునందలి మన విశ్వాసమునకు మన విధేయత-మన ఆత్మల వ్యక్తిత్వము, శీలము యొక్క నూతన సృష్టిని అభివృద్ధిపరుస్తుంది (మత్తయి 15:15-20; రోమా 6:19; 2 కొరింథీ. 5:16-19; ఎఫెసీ. 4:20-24).

దేవుని వాక్యమునకు బయట, గుర్తింపు, పరిశుద్ధాత్మ క్రైస్తవులతో పనిచేయు ఒక పద్ధతియైయున్నది. రోమా 8:12-16; ఎఫెసీ. 1:13 చూడండి. మనము మన భౌతిక దేహమును విడిచిపెట్టిన తరువాత, నమ్మకమైన విశ్వాసులలో పరిశుద్ధాత్మ ప్రసన్నత మన క్రొత్త శరీరమును గూర్చిన నమ్మికను కలిగిస్తుంది (రోమా 8:10, 11). మనతో పరిశుద్ధాత్మ సహవాసము, మహిమగల దేవుని రాజ్యములో, జీవమను మన స్వాస్థ్యమునకు సంచకరువుగా కూడ ఉంటుంది (రోమా 8:17; ఎఫెసీ. 1:14). క్రైస్తవులు, పరలోకమందున్న తండ్రితో సంభాషించునప్పుడు, పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడు (రోమా 8:26, 27). గుర్తింపు అనగా, క్రొత్త శరీరముతో పునరుత్థానమును గూర్చిన మన నిరీక్షణ, మన స్వాస్థ్యము మరియు మన తండ్రితో స్పష్టమైన సంబంధము; పరిశుద్ధాత్మ తన సహవాసము ద్వారా క్రైస్తవులకు ఎలా సహాయపడతాడో తెలుపుతాయి. ఆయన మనమర్థముచేసికొను దేవుని వాక్యము ద్వారా కూడ మనలను నడిపిస్తాడు; అయినప్పటికి, మనమేమి వింటామో, అర్థము చేసికొంటామో మరియు మన విశ్వాసమును ఉంచుతామో వాటి ద్వారా పరిశుద్ధాత్మ మనలను నడిపిస్తాడు (రోమా 8:5-8; యాకోబు 1:2-4, 22-25; 2:16, 17).

సంఘము మరియు యేసుక్రీస్తు రాజ్యమునకు మధ్య ఉన్న సంబంధము వైపు ఇప్పుడు మన ఆసక్తిని త్రిప్పుదాము. అయితే మొదట మనము దేవుని రాజ్యము మరియు ఆయన కుమారుని రాజ్యమునకు మధ్య ఉన్న సంబంధమును గూర్చి ఆలోచన చేయుదుము. దేవుని మరియు క్రీస్తు రాజ్యము మధ్య ఉన్న సంబంధమును అర్థము చేసికొనుట; సంఘము మరియు క్రైస్తవుల రాజు, ప్రధానయాజకుడు, ప్రభువు మరియు భూమిమీద తన శరీరముగా పనిజేస్తున సంఘము యొక్క శిరస్సుగా యేసు పరిపాలన, మధ్య సంబంధమును స్పష్టముగా వివరిస్తుంది. "నా

యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని" యోహాను 6:38 అని యేసు పదే పదే చెప్పగా వినిన బైబిలు విద్యార్థుల కొరకు ఎంతో గందరగోళమును తీసివేస్తుంది. "నీ రాజ్యము వచ్చునుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక" మత్తయి 6:9 అని దేవునికి ప్రార్థించమని తన శిష్యులకు ఆయన నేర్పినాడు. దేవుని కథలో తన పాత్రను గూర్చి యేసు ఏమి చెప్పినాడో మనము వినవలెను మరియు తీవ్రముగా ఆలోచించవలెను. "ఆయన ఎవరు," ఆయన ఎందుకు వచ్చినాడు అని ఇంకా అయోమయములో ఉన్నవారికి యేసు తన చివరి వినతిని తెలియజేసినాడు: ''కావున యేసు-మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయననని యు, నా అంతట నేనేయేమియుచేయక, తండ్రి నాకు నేర్పినట్లు ఈ సంగతులు మాటలాడు చున్నానని యు మీరు గ్రహించెదరు" యోహాను 8:28.

భూమిమీద ఆయన కాలములో లేక పరలోకములో ఆయన పరిపాలన కాల ములో యేసు తన కొరకు ఎప్పుడు, ఏమి సాధించుకొనలేదు. హెబ్రీ. 1:5-13 చూడండి. ఫిలిప్పీ. 2:6-11లో 11వ వచనమును గమనించండి, యేసు కలిగిన అదే వైఖరి తాను కలిగియున్నట్లు పౌలు ఫిలిప్పీయులకు విన్నవించుకొంటున్నాడు; "ప్రతివాని నాలుకయు **తండ్రియైన దేవుని మహిమార్థమై** యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును." ఆయన కలిగియున్న పిల్లలు మరియు వారిని ఆయన కొరకు అభివృద్ధి పరచుట, యేసు తన తండ్రిని మహిమపరచు పద్ధతియైయున్నది. దీనిని గురించే పౌలు ఫిలిప్పీ. 2:15లో మాట్లాడుట కొనసాగించినాడు. దేవుని వాక్యములో మనము చాలా స్పష్టమైన రెండు బోధలను అర్థము చేసికొనవలసియున్నది: **మొదటిది,** తన పరలోకరాజ్యములో తన పిల్లలుగా ఉండునట్లు దేవుడు మనలను సృజించినాడు (రోమా 8:18-30; ప్రకటన 21:7): **రెండవది,** ''అనేకమంది కుమారులను మహిమకు తెచ్చుటకు,'' యేసు రాజుగా, యాజకునిగా నియమింపబడినాడు (హెబ్రీ. 2:10; యోహాను 10:14-16).

యేసు దేవుని రాజ్యమును ప్రకటించినాడు. దేవునిరాజ్య పరిధిలోనే యేసుక్రీస్తు నకు రాజ్యమియ్యబడియున్నది. ఆయన తిరిగి తన తండ్రికి అప్పగించు రాజ్యము అదే రాజ్యమైయున్నది. మనము అందులో ఉండవలెనని కోరుకొనవలెను. "దేవుని చిత్తము నెరవేర్చుట" గాక, యేసు ఎప్పుడు తన కొరకు ఏదైనా సాధించవలెనని చూడలేదు. యేసు మనస్సును అభివృద్ధిపరచుకొనుట, క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదల యైయున్నది (1 కొరింథీ. 2:16). యేసు ఆలోచించునట్లుగా మనము దేవుని చిత్తమును గూర్చి ఆలోచించుట నేర్చుకొనవలెను. సిలువపై యేసు జీవితపు బలి; దేవుని కుమారులు, కుమార్తెలు మన రక్షణలోనికి ఎదగగలుగునట్లు, దేవుడు మానవుల కొరకు "పరలోక రాజ్యమును" అందుబాటులోనికి తెచ్చునట్లు, ఆయనను నీతిమం తునిగా చేసినది (ఎఫెసీ. 2:7; 2 కొరింథీ. 6:16-18; గలతీ. 4:19; 5:16).

క్రైస్తవులు, మన కొరకు వాస్తవమైన "క్రీస్తునందు" నివసించు స్థలమును అంగీకరించవలెను. "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను బోధ యొక్క శక్తిని బట్టి, మనము కరుణాపీఠము మీద జీవిస్తాము. రోమా 3:21-26; 4:25; 5:1 చూడండి. ఈ కరుణాపీఠము మందిరములో "అతి పరిశుద్ధ స్థలము"లో పనిజేసినది (హెబ్రీ. 9:1-5). యేసు క్రైస్తవుల "ప్రాయచ్చిత్తార్థబలి" అవుటవలన, అతి పరిశుద్ధ స్థలము" ఇప్పుడు పరలోకములో దేవుని సన్నిధిలో ఉన్నది (హెబ్రీ. 10:19-22). పైన చెప్పినవన్నీ, క్రైస్తవులు బాప్తిస్మమునకు ముందు మారుమనస్సు పొందినప్పుడు అంగీకరించిన, దేవుని క్రొత్త నిబంధనలో చేర్చబడియున్నవి. మత్తయి 26:18; హెబ్రీ. 10:16, 17 చూడండి. మనము దేవుని సహవాసములో జీవిస్తాము (1 యోహాను 1:5-7). "కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు శక్తి గలవారమగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు" 2 కొరింథీ. 1:3, 4.

ఇప్పుడు మనము, యేసుక్రీస్తు రాజ్యము మరియు సంఘమునకు మధ్య ఉన్న సంబంధమును గూర్చి ఆలోచించుదము. దేవుని రాజ్యమును గూర్చి బోధించుట ద్వారా సాతాను రాజ్యములో నుండి "బయటకు పిలువబడిన" ప్రజలు, ఇంతకముందే దేవుని కుమారుని రాజ్యములోనికి మార్పుచెందియున్నారని అర్థము చేసికొనకపోతే, గందరగోళము పెరిగిపోవచ్చును (కొలొస్స. 1:13, 14). సంఘము గాని, క్రీస్తురాజ్యము కాని బోధింపబడలేదు కాని, దేవుని రాజ్యము మాత్రమే బోధింపబడినది (అపొ. కార్య. 20:25). "పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి" మత్తయి 4:17 అని యేసు ప్రకటించినాడు. మరియు ఆయన తన శిష్యులతో, "ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచు వరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను" మార్కు 9:1. యేసు ప్రభువు సత్యము చెప్పియున్నాడా? అవును ఆయన సత్యమే చెప్పి యున్నాడు! తన తండ్రి కొరకు పిల్లలను అభివృద్ధి పరచుటకు, దేవుని రాజ్య పరిధిలోనే యేసుక్రీస్తుకు రాజ్యమివ్వబడినది. సాధారణ సత్యమేమనగా, యేసుక్రీస్తు తన కొరకు తాను పనిచేసికొనలేదు. మనుష్యులను సృష్టించుట కొరకైన తండ్రి ఆశల కొరకు ఆయన పనిజేసినాడు. ఇది వాస్తవమవ్వాలి, అది, దేవుని రాజ్యము మరియు తానేమి చేయుటకు పంపబడ్డాడో, దానిని తండ్రి కొరకు చేయుటకు ఆయనకు ''పరలోక మందును భూమిమీదను సర్వాధికారము'' ఇవ్వబడుటకు మధ్య సంబంధమును విశదపరుస్తుంది.

"ప్రస్తుత దుష్టయుగము" నందు, పరిపక్వత చెందిన ప్రజలు తమ పరిపక్వత చెందిన దశలో సాతాను రాజ్యములో కాలము గడుపుతారు (గలతీ. 1:4). మత సంస్థ లలో ఉన్నత స్థానాలలో ఉన్నవారి ద్వారా; విద్యా సంస్థలలో నాస్తికుల ద్వారా,రాజకీయ బలగాలలో వివాహము పెద్ద వ్యాపారమవుట ద్వారా మరియు వినోధములో వార్తా మాధ్యమముల ద్వారా సాతానుడు లోక రాజ్యమును పరిపాలిస్తున్నాడు. 2 కొరింథీ. 10:2-6; 11:13-15 చూడండి. లోక రాజ్యములో పరిపక్వతచెందిన ప్రజలను, వారి పాపముల ద్వారా సాతానుడు ఏలుతున్నాడు. యోహాను 8:34; రోమా 5:21; ప్రకటన 12:12, 13 చూడండి. క్రైస్తవులు, "నీతిమంతులుగాతీర్చబడిన పాపుల" తో చేరియున్న సభను అనగా సంఘమును, అదే యేసు రాజ్యమయినట్లుగా తలంచకూడదు (రోమా:5:18) వాస్తవానికి మన పౌరసత్వము యేసు రాజ్యములో ఉన్నది, అయినప్పటికి, పౌరులకంటె యేసు రాజ్యముఎంతో అధికమైనది.

క్రీస్తు మరియు దేవుని రాజ్యము యొక్క వాస్తవికతను బైబిలు బోధకులు పోగొట్టినప్పుడు, బయటకు పిలువబడిన వారిని దేవుని రాజ్యపౌరులు కాక మరేదో చేయు ప్రయత్నము చేయవచ్చును. అయితే, ఎందుకు? సంఘము, అవును, సంఘము "బయటకు పిలువబడిన" వారే. మనము ప్రజలము. సువార్తలలోని విషయములన్నిటిని కలిపి ఆలోచించకుండ, ఇక్కడొక విషయం అక్కడొక విషయముపై నమ్మకముంచు ప్రజలు, ఈ కథతో దేవుని ప్రధాన కదలికలను అర్థము చేసికొనుటకు కష్టపడవలసి వచ్చును. క్రైస్తవులు బైబిలు విద్యార్థులు మనము యేసుక్రీస్తు శిష్యులము. దేవుడు అనేక మంది గ్రంథకర్తలను వినియోగించినప్పటికి బైబిలు ఒకే పుస్తకమైయున్నది. అది దేవుని కథ అయితే మనము ఆ కథను పూర్తిగా వినవలసిన అవసరమున్నది. అది కాలమునకు ముందు నిత్యత్వములో ప్రారంభమయినది మరియు కథ ముగింపు నెరవేర్పు కాలము తరువాత నిత్యత్వములో జరుగుతుంది అప్పుడు భూమి ఇక ఎన్నటికి ఉండదు (రోమా 8:28-30; 11:33-36; 13:11-14; 15:13).

క్రైస్తవులు, "మానవ జ్ఞానము" ద్వారా క్రీస్తు రాజ్యములోని జీవమును కొలుచుట మానుకొనవలెనని నిర్ణయించుకొనవలెను (1 కొరింథీ. 1:17, 19, 21; 2:5; 3:18-23; 4:6). పిల్లలు, వారి భౌతిక ప్రపంచములో భౌతిక గుర్తింపు సాధించుటకు వారిని ప్రోత్సహించుటకు వారి తలిదండ్రులు తరచుగా వాడు కొలత, భౌతిక వస్తువుల యొక్క అందము, బలము; అయితే, దేవుని కుమారులగా గుర్తించుటకు యేసు వాడిన కొలత, క్రీడాభ్యాస దేహములు కలిగి ఎత్తుగా బలముగా ఉన్న మనుష్యులు కాదు. "సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు" మత్తయి 5:9 అని ఆయన చెప్పినాడు. పూర్తిగా వృద్ధిచెందిన శరీర సౌష్టవముతో ఉన్న యవ్వన స్త్రీలను "శారాలాంటి" విశ్వాసము గలిగిన స్త్రీలుగా బైబిలు వివరించుట లేదు. 1 పేతురు 3:3-6 చూడండి. దేవుని ఆత్మీయ రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారమును" తెరుచుట కొరకు, మన విశ్వాస నిర్మాణమునకు సరైన అధ్యయన క్రమమును మనము నిర్వహించవలెను. పరిశుద్ధాత్మ ద్వారా తెలుపబడిన ఆత్మీయ కొలతల ద్వారా మనము జీవితమును కొలువవలసియున్నది (గలతీ. 5:16, 22-26).

మన ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చుటవలన, భూమిమీద ఉన్న ప్రతి వ్యక్తి పరలోకములో తండ్రితో స్థానము కలిగి యున్నారు (ప్రసంగి 12:7). మానవుల "జీవాత్మ"లన్నిటికి ఆయన తండ్రియైయుండవలెనని ఆయన కోరిక (హెబ్రీ. 12:9). ఆయన రాజ్యములో పిల్లలను కలిగియుండవలెననునది ఆయన ప్రణాళిక, మన పక్షముగా పిల్లలుగా ఉండుటకు నిర్ణయించు కొనవలసిన అవసరమున్నది. మన ఆత్మ దేవుని పోలికలో ఉండుటవలన, ప్రతి వ్యక్తి యొక్క ఆత్మ దేవుని బిడ్డ అయ్యే శక్తిని కలిగిఉన్నది (యాకోబు 3:9). మానవ ఆత్మలన్నీ తన పిల్లలుగా ఆయన దగ్గరకు తిరిగివెళ్ళుటకు దేవుని హృదయములో తెరువబడిన స్థానమున్నది; అయినప్పటికి, భూమిపై మన కాలములో మనకప్పగింపబడిన భౌతిక విషయములలో మన గృహ నిర్వాహకత్వమును నిరూపించుకొనవలసిన అవసరమున్నది (లూకా 16:11, 12). మనము మన శరీరములను "నీతి సాధనములుగా" ఉపయోగించవలసియున్నది (రోమా 6:13). తీర్పుదినమున క్రైస్తవుల కొరకున్న అంశము మన గృహనిర్వాహకత్వ మును గూర్చినదైయున్నది. "యేసు ఉపమానములు" అని పేరు పెట్టబడిన నా పుస్తకము, నాలుగవ భాగము, "లోకమునందు మరియు దేవుని రాజ్యమునందు ఉన్న ప్రతివాని కొరకైన దేవుని తీర్పు"ను చూడండి.

అనేక శతాబ్దలుగా, క్రైస్తవులుగా గుర్తింపు పొందిన అనేకమంది ప్రజలు, "మానవ జ్ఞానము" ద్వారా అభివృద్ధిచెందిన "సంఘముల యొక్క పెట్టె"లో మానసికముగా బంధింపబడి ఉన్నారు. ఈ పెట్టెలో ఉన్నటువంటి ప్రజలు వారు చూస్తున్న సంఘమును గూర్చి మాత్రమే ఆలోచించగలరు; కాని క్రైస్తవులు దేనిలో నూతనముగా జన్మించినారో ఆ ఆత్మీయ రాజ్యమును చూడలేక పోతున్నారు. తత్ఫలితముగా, ఈ మత ప్రజలు యూదుల శ్రేణిలో చేరియున్నారు. యేసు చెప్పిన ప్రజలు, శిష్యులు గ్రహించిన "పరలోకరాజ్య మర్మములు ఎరుగ"లేక పోయినారు (మత్తయి 13:11). యేసు పౌలు కిచ్చిన ఆజ్ఞలో చెప్పినట్లు, రెండు పరిపాలిత శక్తులను లేక రాజ్యములను మనము చూడలేకపోయినట్లయితే, "సంఘము" అను మాటకు అర్థమేలేదు. అపొ. కార్య. 26:18 చూడండి. అనేకమంది బోధకులు, ఉపదేశకులకు ఈ రెండు రాజ్యములను గూర్చిన "కాలము విషయము"లో చురుకైన దృష్టిలేనందువలన, ఈ రెంటిని దేవుని వాక్యములోలేని మరొకటి -"సంఘము" చేసినారు. దేవుని కుమారుని రాజ్యమునకు, బయట లేక ప్రక్కన లేక అలాంటి "ఒంటిగా నిలిచియుండు" తత్వము (వాస్తవము)గా వారు దీనిని చేసినారు. మానవ జ్ఞానము ద్వారా అభివృద్ధిచేసిన మత

సంస్థల మాటల ప్రకారము దేవుని రాజ్యము ఆలోచింపబడకూడదు. మొదటి కొరింథీ మొదటి నాలుగు అధ్యాయములలో అపొస్తలుడైన పౌలు పరిష్కరించుటకు చూచినది ఈ "మానవ జ్ఞాన సమస్యనే." మానవ జ్ఞానముతో దేవుని జ్ఞానమును చెరిపివేయుటకు చూచు ఒకటి లేక రెండు గుంపుల ద్వారా క్రైస్తవ మత గుంపులలో ఈ విభజనలన్ని వచ్చినవని మనమర్థము చేసికొనినాము.

"మానవ జ్ఞానము యొక్క పెట్టి"లో ఉన్న మత ప్రజలు, సాధరణముగా సంఘ మును రాజ్యమునకు వెలుపల  ఒక వాస్తవము (తత్వము)గా చూస్తారు. వీరిలో అనేకమంది మత గుంపులు యేసు ఇంతక ముందే నెరవేర్చినవాటిని ఆయన చేయాలని ఎదురు చూస్తున్నారు. ఆయన మరల భూమిమీద జీవించుటకు ఎంత మాత్రమును సంతోషముగా లేడు (లూకా 9:41; యోహాను 19:30). యేసు దేవుని రాజ్యమును ప్రకటించినాడు. అపొస్తలులు దేవుని రాజ్యమును ప్రకటించవలెనని వారికి బోధించి నాడు (అపో. కార్య. 19:8). క్రైస్తవులు క్రీస్తురాజ్యములోనికి మార్చబడియున్నారు (కొలొస్స. 1:13). సంఘ "అధిపతి, రక్షకుడు"గా యేసు దేవునికి, క్రైస్తవులకు సేవజేస్తు న్నాడు (అపో. కార్య. 5:31). యేసు మరియు అపొస్తలుల బోధలలోని వారి విశ్వాసము ద్వారా, దానిని పాటించు వారి యొద్దకు దేవుని రాజ్యము ఇంతకుముందే వచ్చి యున్నది (మత్తయి 6:10). ఈ బోధలు, మానవులను సృజించుటలోని దేవుని ఉద్దే శమును నెరవేరుస్తాయి (రోమా 8:29). భూమిమీద పరిపాలించుటకు యేసు తిరిగి వచ్చుటను గూర్చి లేఖనములు ఏమీ చెప్పుటలేదు, మధ్యాకాశములో ఆయన కని పిస్తాడని మాత్రమే అవి చెప్పుచున్నవి (1 థెస్స. 4:15-18). అయితే ఆయన భూమిమీద పాలించుటకు ఎందుకు వస్తాడు? మన తీర్పు తరువాత, యేసు తండ్రికి తిరిగిఇచ్చు రాజ్యములోని భాగము సంఘమైయున్నది (మత్తయి 13:36-43; యోహాను 17:20-24). భూమిమీద పాలించుటకు ఆయన వచ్చినట్లయితే ఇంతకంటె ఎక్కువ ఏమి చేస్తాడు? బహుశ, "రెండవ అవకాశము"ను గూర్చి, కొంతమంది ప్రజలు సాతాను బోధను నమ్ముచున్నారు. యూదులకు గాని, ఇతరులకు గాని రెండవ అవకాశము ఇచ్చుటకు, యేసు తిరిగి వస్తాడని సూచించునది బైబిలులో ఏమి లేదు. దేవుడు ఆయన రాజ్యము లోని కొన్ని భాగములు, భాగమనగా దాని గురించి మనకు తెలియని భాగము, యేసు పరిపాలన క్రింద ఎప్పుడూలేవు (1 కొరింథీ. 15:27; ద్వితి. 29:29). అయితే, "అనేకమంది కుమారులను మహిమకు తెచ్చు"టకున్న ఆయన పాలన, అనగా పరి పాలించుటకు ఆయనకివ్వబడిన దేవుని రాజ్యములోని భాగమును యేసు తిరిగి ఇచ్చిన తరువాత కాలము ఆగిపోతుంది (1 కొరింథీ. 7:29, 30; హెబ్రీ. 2:10).

ప్రస్తుతము యేసు క్రైస్తవుల రాజు (అపో. కార్య. 2:32-36). ఈ విధానములో, ఆయన రాజ్యములోనికి మార్పు చెందిన అదే ప్రజలయొక్క శిరస్సుగా ఆయన దేవునికి సేవజేస్తున్నాడు. ఆయనలో జీవముండెను ఆయన జీవము మన జీవమును గూర్చి క్రైస్తవులను వెలిగించుచున్నది (యోహాను 7:16, 17; 8:12; 10:14; 11:25, 26; 14:6, 7). యేసు బోధలు లేకుండ మానవులముగా ఎలా పనిచేయవలెనో మనకు తెలియదు (రోమా 1:18-32). ప్రతితరములోను మానవులు దీనిని రూఢిపరచలేదా? మనమెందుకు ఎలా సృజింపబడినామను దానిని గూర్చి మన కొరకు ఆలోచించుటవలన, యేసును మన శిరస్సుగా ఎందుకు కలిగియుండవలెనో తెలుస్తుంది. సాతాను రాజ్యములోనుండి పిలువబడిన ప్రజలను గూర్చి ఆలోచించుటకు, ఆజ్ఞలిచ్చుటకు మరియు నడిపించు టకు, యేసు మన శిరస్సైయున్నాడు. యేసుక్రీస్తు రాజు, ప్రభువు, ప్రధానయాజకుడు, అధికారి, రక్షకుడు; అవును మరియు "పిలువబడిన ప్రజల" సంఘమునకు శిరస్సై యున్నాడు (ఎఫెసీ. 1:22, 23). సంఘము ఒక ప్రణాళిక కాదు. సంఘము దేవుని, క్రీస్తుని రాజ్యము కాదు. సంఘమనగా, ప్రస్తుతము యేసు పరిపాలనలోనికి మార్పు చెందిన కొంతమంది ప్రజా సముదాయము. మనము సార్వత్రికముగా "బయటకు పిలువబడిన" వారము; అయితే ఈ ప్రజలలోని ప్రతి స్థానిక సభ సంఘమైయున్నది: "యాలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందును" మత్తయి 18:20 అని యేసు చెప్పినట్లుగా అది పని జేస్తుంది. "క్రీస్తుసంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" రోమా 16:16 అని రోమాలోని పరిశుద్ధులకు పౌలు చెప్పినట్లుగా అది పనిజేస్తుంది. సంఘము ఒక ప్రత్యేక కార్యక్రమము కొరకు కూడుకొన్న లేక విడిపోయినా సంఘము సంఘమే (1 కొరింథీ. 14:26). ఈ సంఘములన్నింటిలోని సభ్యులందరు యేసుక్రీస్తు రాజ్యము లోనికి మార్చబడియున్నారు (అపో. కార్య. 8:4; 20:7). యేసు మరియు దేవుని యొక్క ఒకే ఒక రాజ్యము ఉన్నది (యోహాను 17:20, 21; కొలొస్స. 3:1-4).

యేసు మన "అధిపతి, రక్షకుడు" అపో. కార్య. 5:31. ఆయన శరీరములో పని చేయుట కొరకు క్రైస్తవులకు, అంధకార సంబంధమైన రాజ్యములో నుండి వెలుగులోనికి ఒక మార్పు సంభవించినది. మనము యేసును మన శిరస్సుగా అంగీకరించటము వలన మనకు దేవుని జ్ఞానములోనికి మార్గము దొరికియున్నది. మనము క్రీస్తు మనస్సు కలిగియున్నాము (1 కొరింథీ. 2:16). లోకములో బ్రతుకుట కొరకే పుట్టియున్నాము అను ఉద్దేశముతో తప్పిపోయిన ప్రజలలో నుండి దేవుని పిల్లలను అభివృద్ధిపరచుట ఆయన ప్రణాళికయైయున్నది. కాబట్టి, ఆయన ఒకవేళ భూమిమీదకు మరల వస్తే మానవులకు ఇంతకంటే ఎక్కువ ఏమి చేస్తాడు? "వారు తమ అవిశ్వాసములో నిలువక పోయినయెడల," "ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు" రోమా 11:23, 27 అని మనకు తెలుసు. యేసు పరమునకు తిరిగి వెళ్ళిన తరువాత మనము "దేవుని ఇశ్రాయేలు" గుర్తింపును కూడ ఎరిగియున్నాము. గలతీ. 1:13లో "దేవుని సంఘము" అని చెప్పబడిన అదే ప్రజలు 6:16 "దేవుని ఇశ్రాయేలు"గా చెప్పబడ్డారు. 1 పేతురు 1:2లో

సాతాను రాజ్యములో నుండి యేసు "బయటకు పిలిచిన" ప్రజలను పేతురు "దేవుని ఏర్పరచబడినవారు"గా గుర్తించినాడు. రోమా 9:6-8; 11:5-7 చూడండి. "భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వాదింపబడును" ఆది. 12:3 అని దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానము మార్చబడలేదు. దేవుడు యూదులను, అన్యులను విడదీయుటను గూర్చిన మర్మము తనకు బయలుపరచబడినదని ఎఫెసులోని సంఘమునకు అపొస్తలుడైన పౌలు చెప్పినాడు (ఎఫెసీ. 3:2-6). దేవుడు అబ్రాహామునకు చేసిన తన వాగ్దానమును ఎలా నెరవేరుస్తున్నాడో స్పష్టముగా అర్థము చేసికొనుటకు, ఎఫెసీ పత్రికలోని మొదటి మూడు అధ్యాయములను, రోమా పత్రికలో తొమ్మిది నుండి పదకొండు అధ్యాయములను దయచేసి చూడండి. ఆది. 12:3 మరియు ఆరవ పాఠమును చూడండి.

దేవుని రాజ్యమను గొడుగుక్రింద, భౌతిక ఇశ్రాయేలు మరియు సంఘము యొక్క ప్రయోజనము కొరకు యేసు అనేక విషయములను సృజించినాడు. యేసు మరియు దేవుని రాజ్యము ద్వారా అవి మన మనస్సులో ముందుగా ఉంచుకొని నట్లయితే, ఇతర అంశములను తేలికగా అర్థము చేసికొనవచ్చును (ఎఫెసీ. 5:5) దేవుడు ప్రజలను సృజించిన విధానము మార్చబడునందున, ఇశ్రాయేలీయులు మరియు క్రైస్తవులు, ఒకే రకమైన సామర్థ్యములు కలిగిఉంటారని మనమర్థము చేసికొని నాము. యేసు, ఇశ్రాయేలీయులకు మౌఖికముగా, క్రైస్తవులకు సువార్తల ద్వారా బోధించి నాడు. మన వ్యక్తిగత "ఆత్మల"కు సహకరించు విధానములో, మన మనస్సు, హృద యము, మనస్సాక్షి మరియు శరీరము యొక్క సామర్థ్యతలు మార్చబడలేదు. ఆదాము, హవ్వలు దేవుని నిబంధన మీరుటవలన మనము పొందిన "మంచి చెడులను ఎరుగు" మన సామర్థ్యము, మానవుల యొక్క దేవుని రూపకల్పనను తీసివేయలేదు. కూడలిలోని వీధి దీపమువలె, మన జ్ఞాపక శక్తి మరియు మనస్సాక్షి ఇంకా పనిజేస్తున్నాయి. మనము నమ్మినది మంచి అని క్రైస్తవులు అనుకొనినప్పుడు, మనము పచ్చలైట్ పొంది ముందుకు వెళతాము. మనము నమ్మేది మంచి అని, మనము నమ్మేది చెడు అని, ప్రజలందరు రెండు పెద్ద జాబితాలను తమ జ్ఞాపకశక్తిలో భద్రపరచుకొంటారు. మనలను మనము తెలిసికొను సామర్థ్యమును కూడ మనము కలిగియున్నాము (2 కొరింథీ. 13:5). "ఒకడు తన గురించి తాను తెలిసికొనుట," మనస్సాక్షి అను మాటకు అర్థమైయున్నది. మనమెన్నుకొన్నది చెడు అని మన మనుకొనినప్పుడు, మనము మన మనస్సాక్షిని ఉల్లంగిస్తున్నాము. మూడవ పాఠము చూడండి. దోషారోపణ, పరిపక్వత చెందిన ప్రజల యొక్క మహిమ కొరకైన సహజ అవసరతను ఇంకా దొంగిలిస్తుంది.

"క్రీస్తునందు" విశ్వాసులైన క్రైస్తవులు, మేలు చేత కీడును జయించవచ్చును (రోమా 12:21). "మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండుటకు" రోమా 16:19 దైవత్వములోని ముగ్గురు వ్యక్తుల యొక్క సహాయము మనకు అవసరమైయున్నది. ప్రతిరోజు ప్రతి గంట కృప మరియు సహాయము క్రైస్తవులకు అవసరమైయున్నది. మొదటిది క్రీస్తు బలియొక్క కృప మరియు మన ప్రధానయాజకునిగా ఆయన పని మనకు అవసరమైయున్నది. రెండవది, మన రాజైన యేసు, రాత్రి పగలు మనలను రక్షించి, నడిపిస్తాడు (మత్తయి 28:18; ఎఫెసీ. 1:18-21). మూడవది, పరిశుద్ధాత్మ యొక్క పరిశుద్ధపరచు "ఉచిత" ప్రణాళికలో క్రైస్తవులు చురుకుగా పాల్గొనవలసియున్నది (2 థెస్స. 2:14). నాలుగవది, ప్రతి రోజు మన తండ్రి యొద్ద నుండి వచ్చు శ్రేష్టమైన ప్రతి యీవి మనకు అవసరమైయున్నది (2 కొరింథీ. 1:3, 4; యాకోబు 1:16, 17). ఐదవది, దైవత్వముతో మనకు అవసరమైన సహజ అవసరత అయిన సాంఘీక అంగీకారము యొక్క తృప్తి కొరకు సంఘ సహ వాసము మనకవసరమైయున్నది (1 కొరింథీ. 12:21-26; ఎఫెసీ. 4:14-16). "నా తల్లి యెవరు? నా సహోదరులెవరు? అని చెప్పి తన శిష్యుల వైపు చెయ్యి చాపి-ఇదిగో నా తల్లియు నా సహోదరులును; పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పన చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు" మత్తయి 12:48-50 అని యేసు చెప్పినాడు. 2 కొరింథీ. 6:14-16 చూడండి.

మన తండ్రితో క్రైస్తవుల ప్రస్తుత సంబంధము తరువాత పాఠములో వివరించ బడును.